జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 26 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 333 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, ప్రభుత్వ సెలవుదినం : రాములకృష్ణ ద్వాదశి, మొహరం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com




WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


# నకిలీ 2-బీహెచ్‌కే కేటాయింపుల పేరుతో భారీ మోసం

### ముగ్గురు అరెస్ట్.. 79 నకిలీ అలాట్‌మెంట్ ధ్రువపత్రాలు స్వాధీనం

### పేదల నుంచి రూ.50 వేల నుంచి లక్ష వరకు వసూళ్లు..

### ప్రభుత్వ అధికారుల పేరుతో నమ్మబలికిన ముఠా

**బోయిన్ పల్లి, జూన్ 25.(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ 2-బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపులు ఇప్పిస్తామని చెప్పి దాదాపు వంద మంది పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను మోసం చేసిన ముఠాను అల్వాల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 79 నకిలీ 2-బీహెచ్‌కే అలాట్‌మెంట్ ధ్రువపత్రాలు, నేరానికి ఉపయోగించిన మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. . పోలీసుల కథనం ప్రకారం... తిరుమలగిరికి చెందిన తిమ్మిరి గోపీనాథ్ పుష్పలత, ఆమె కుమారుడు తిమ్మిరి గోపీనాథ్ విశాల్, తిరుమలగిరిలోని

- మిగతా 2లో




# గ్యారంటీల పేరుతో మోసం..

# హామీలు హుష్‌కాకి!

### రైతుబంధు ఆపారు.. రాహుల్ బంధు మొదలుపెట్టారు అంటూ కేటీఆర్ ఫైర్

### చేవెళ్లలో కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

### 2029లో కేసీఆర్ సీఎం కావడం ఖాయం: కేటీఆర్



**చేవెళ్ల, జూన్ 25 (ప్రజా జ్యోతి):**

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో ప్రజలను ఆకట్టుకున్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని, హామీలు ఇప్పుడు హుష్‌కాకిగా మారాయని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం, సర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ఘాటు విమర్శలు చేశారు. "కాంగ్రెస్ పాలనలో సగం కాలం పూర్తయింది.. కానీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు" అని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రచారాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ రంగం సంక్షోభంలోకి వెళ్లడానికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని,

- మిగతా 2లో

# ఘనంగా.. వనమహోత్సవం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా మొక్కల నాటకం, ఉచిత పంపిణీ

**అల్వాల్ జూన్ 25 ప్రజా జ్యోతి**

వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా స్థానిక కాలనీలో మొక్కల నాటకం మరియు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి , డీసీ భోగేశ్వర్ , హార్టికల్చర్ విభాగానికి చెందిన అనిల్, నవీన్, భాస్కర్, శ్రీధర్ గౌడ్, అరుణ్, సాజిద్, ప్రేమ్, ప్రశాంత్, మహేందర్, హనుమంత్, మహేష్, గిరి, సందీప్ పాల్గొని మొక్కలు నాటారు. అలాగే కాలనీ సభ్యులు దివాకర్ రెడ్డి, అంజి రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొని మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానికులు మొక్కలను స్వీకరించి వాటిని సంరక్షిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం చివర్లో నిర్వాహకులు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. వనమహోత్సవం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని వారు పేర్కొన్నారు.




# ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- సౌకర్యాల లేమి.. కనీస వసతులు కల్పించాలి
- నిధుల వినియోగంలో అధికారుల పూర్తి నిర్లక్ష్యం
- రూ. 50 లక్షల కు సంబంధించి కలెక్టర్ విచారించాలి
- మంత్రి ఆసుపత్రిని సందర్శించి నిధులు కేటాయించాలి
- రాత్రి వేళల్లో రోగులకు అందుబాటులో లేని వైద్య సేవలు
- ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగుల ఇబ్బందులు
- సమస్యల్ని పరిష్కరించుకుంటే తప్పని ఆందోళన బాట



6

# 107 కోట్లతో మరో 4 చెరువుల పునరుద్ధరణ

- పూజలు చేసి పనులు ప్రారంభించిన హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాథ్
- చెరువులను ఆహ్లాదంగా మారుస్తున్నందుకు, ప్రభుత్వానికి,హైడ్రాకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు





**రాజేంద్రనగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి)**

వరదల కట్టడితో పాటు భూగర్భ జలాలను పెంపొందించాలనే లక్ష్యంతో చేపట్టిన చెరువుల పునరుద్ధరణలో మరో 4 చెరువుల పనులకు హైడ్రా గురువారం శ్రీకారం చుట్టింది. ఐటీ కారిడార్‌కు చేరువలోని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ఇబ్రహీం బాగ్ లోని ఇబ్రహీం పెద్ద చెరువు, గండిపేట మండలం పుప్పాలగూడలోని భగీరథమ్మ చెరువు, కూకట్‌పల్లి మండలం మూసాపేటలోని కాముని చెరువుతో పాటు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాప్రాలోని కాప్రా చెరువు పునరుద్ధరణ పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రారంభించారు. ఇబ్రహీం చెరువుతో పాటు.. కాముని చెరువుల వద్ద హైడ్రా కమిషనర్ భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని చెరువులను అభివృద్ధి చేస్తున్నందుకు హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువు అభివృద్ధితో మురుగు సమస్యతో పాటు.. దోమల బెడద తప్పించడమే కాకుండా.. ఈ ప్రాంతాలు ఆహ్లాదంగా మారుస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాముని చెరువును 48 ఎకరాలు, ఇబ్రహీం పెద్దచెరువు 97 ఎకరాలు, 54 ఎకరాల్లో భగీరథమ్మ చెరువు, 112 ఎకరాల్లో కాప్రా చెరువును అభివృద్ధి చేస్తున్నారు. ఈ నాలుగు చెరువుల పునరుద్ధరణకు రూ. 107 కోట్లు వెచ్చిస్తున్నారు. చెరువుల్లో పూడికను మొత్తం

- మిగతా 4లో



## 13వ వార్డులో ఇంటింటి ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ ప్రారంభం



**పరిగి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రారంభమైన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని సహకరించాలని పరిగి మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ కోరారు. గురువారం పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఇంటింటి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బీఎల్ఓలకు సహకరించాలని కోరారు. బీఎల్ఓలు ప్రతి ఓటరు ఇంటిని మూడుసార్లు సందర్శించి వివరాలను సేకరిస్తారని తెలిపారు. బీఎల్ఏలు, ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. అర్హులైన ప్రతి పౌరుడు తమ వివరాలను సక్రమంగా అందించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతానికి తోడ్పడాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ లో ఏమైన ఇబ్బందులు వున్న ఎల్లవేళలు వార్డు లో అందుబాటులో వుండి సహకరిస్తానని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, శ్రవన్, నరేష్, ఖైసర్, అంజద్, బీఎల్ఓ నుస్రత్, ఎన్యుమరేటర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్వామీజీ పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై డీజీపీకి ఫిర్యాదు..

లివినతి పత్రం అందించిన స్వామీజీలు

లిచర్యలు తీసుకుంటానని డిజిపి సీవీ ఆనంద్ హామీ





**బషీరాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** హిందూ ధర్మాచార్యులు, సాధు సంతుల పట్ల గద్వాల్ మరియు మల్దకల్ పోలీసు అధికారులు అనుచితంగా వ్యవహరించిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ సి.వి. ఆనంద్‌ని తెలంగాణ సాదు పరిషత్ సభ్యులు విశ్వ హిందూ పరిషత్, సనాతన సాధు సంత్ పరిషత్, మహా జనశక్తి ప్రతినిధులు, కలిసి వినతిపత్రం సమర్పించారు. శంకర్ స్వామిజీ పట్ల, అమర్యాదకర ప్రవర్తన హిందూ సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. గద్వాల్ ఎస్ఐ, మల్దకల్ ఎస్ఐలపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. డీజీపీసి.వి. ఆనంద్ స్పందిస్తూ.. ఘటనపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి వాస్తవాలను పరిశీలిస్తామని, బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర్ స్వామిజీ, శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి సాధు సంత్ పరివార్ జాతీయ మార్గదర్శకులు, శ్రీ వేదగిరి మహారాజ్, శ్రీ యోగేష్ ప్రభు జీ,శ్రీ పగడాకుల బాలస్వామి విశ్వహిందూ పరిషత్ ధర్మచార్య ప్రాంత ప్రముఖ్ , విశ్వహిందూ పరిషత్ గోరక్ష రాష్ట్ర కన్వీనర్ సుభాష్ చందర్, మహా జనశక్తి ప్రతినిధులు శ్రీ శివ, శ్రీ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారరు ..

## సొంతింటి కళ నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

-నూతన గృహప్రవేశం చేసిన ఎమ్మెల్యే

-లబ్ధిదారులకు శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే





**తాండూరు జూన్ 25 ప్రజా జ్యోతి :-** పేదల సొంతింటి కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని తాండూరు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు మండలం గుంతబాస్పల్లి గ్రామానికి చెందిన శ్యామలమ్మ చంద్రయ్య గౌడ్ ల నూతన గృహాన్ని గ్రామ సర్పంచ్ ఈ డ్గి సరిత, అమృత గౌడ్ లతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అలాగే ఐనెల్లి గ్రామానికి చెందిన ప్రమీలమ్మ వెంకటప్ప, వడ్డే మల్లమ్మ ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు.అలాగే గౌతాపూర్ గ్రామానికి చెందిన రాస్నం ఇంద్రజా, చంద్రశేఖర్ రెడ్డి ల ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్నో ఏండ్లుగా ఎదురు చూసిన పేదల ప్రజలకు సొంతింటి కళను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. తాండూర్ నియోజకవర్గానికి అవసరమైన ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు హరీశ్వర్ రెడ్డి, అమృతయ్య గౌడ్,ఆయా గ్రామాల సర్పంచ్లు, లబ్ధిదారులు నాయకులు తదితరున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గవిండ్ల మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన గుడి నిర్మాణ మహోత్సవం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ గవిండ్ల మైసమ్మ అమ్మవారి విగ్ర ప్రతిష్టాపన,ధ్వజస్తంభం నూతన గుడి నిర్మాణ మహోత్సవం స్థానిక సర్పంచ్ ఇందిరా మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి బోనాలు కోడిపుంజులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న గ్రామస్తులు వివిధ మండల నాయకులు అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొని గ్రామ మండల ప్రజలంతా సుఖశాంతులతో ఆయురారోగ్యాలు కురిపిస్తూ సకాలంలో వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని వేడుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి చంద్రశేఖర్,మాజీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,ఏఎంసీ చైర్మన్ రామ్మోహన్ శర్మ,మ్యాదరి చెన్నయ్య,పంతులు రాములు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను సరిచూసుకోవాలి

**ఓటర్ వివరాల సేకరణలు భాగంగా ఎన్యుమరేషన్ పారాలు అందజేసిన బిఎల్ఓలు**





**బషీరాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కుపన్ కోట్ గ్రామంలో ఎస్ఐఆర్ ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న బిఎల్వోలు ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా బుధవారము బిఎల్ ఓ వారితో కలిసి సమీక్షించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, సర్పంచ్ రామ్ శెట్టి ఎన్యుమ రేషన్ పారాలను ఓటర్లకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటర్ వివరాలను సరిచూసుకొని పేరు చిరునామా, వయసు, తదితరు వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత పారాలను ద్వారా సరిచేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు అని తెలిపారు. ఓటర్ జాబితా పూర్తిగా పారదర్శకంగా ఉండే విధంగా ప్రజలు బిఎల్ఓ లకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఓటర్లు బి ఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు పరిగిలో కేటీఆర్ ఘన స్వాగతం

చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఈ రోజు ఉదయం 10:00 గంటలకు మన రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవనీయులు కేటీఆర్ పరిగిలో ని ఎస్ గార్డెన్ కు విచ్చేయుచున్నారు.కావున చౌడాపూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సొసైటీ డైరెక్టర్లు,బి ఎల్ ఓ లు,పార్టీ సభ్యత్వం కొరకు బూత్ వైజ్ గా మన గ్రామాల నుండి ఉన్నవారు అందరూ ఈరోజు ఉదయం 10:00 గంటల వరకు పరిగి లోని ఎస్ గార్డెన్ కు వచ్చి సభను విజయవంతం చేయగలరని మనవి.

## బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు




**కత్బుల్లాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి)** బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి తన కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నాడు... ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మికులు, అలాగే ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు,నియోజకవర్గ నాయకులు, మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి కార్మికులు, మరియు మీడియా మిత్రులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... స్థానిక కార్మికులు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే కార్మిక నాయకుడు రవి ఎలప్పుడు కార్మికులకు కష్టమొచ్చిన నేనున్నా అంటూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేదాకా వురుకునే ప్రసక్తే లేదని ముందుండి మా కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న రవి కి మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేద కల సహకారం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మొదటిలో విడుతలో ఇల్లు నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న మల్లేష్ నూతన గృహప్రవేశం లో పాల్గొన్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాకల్ పల్లి చంద్రశేఖర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నూతన ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానలు శరవేగంగా కొనసాగడానికి మన పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నాడని అన్నారు.పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకమని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నవీన్ కుమార్, గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్,మల్లేష్,బాలు,సన్నాసి కృష్ణయ్య,అంజి,బోర్ర శ్రీనివాసులు,,పరి శ్రీనివాస్,సత్తయ్య మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబిత రూపకల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**డిప్యూటీ తాసిల్దార్ మహేష్**



**బంట్వారం,జూన్ 25 (ప్రజాజ్యోతి):** ఓటరు జాబిత రూపకల్పనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిప్యూటీ తాసిల్దార్ మహేష్ అన్నారు, గురువారం బంట్వారం మండల కేంద్రంలోని బూత్ నెంబర్ 253 లో స్వయంగా ఓటర్లకు ఎన్యూమారేషన్ ఫారాలను అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, బిఎల్ఓ లు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అదేవిధంగా నకిలీ ఓట్లను తొలగించాలని, ప్రతి ఒక్కరూ బిఎల్వోల నుండి ఎన్యూమరేషన్ ఫారలను తీసుకొని తమ వివరాలను నమోదు చేసి ఓటు హక్కును పొందాలని అన్నారు,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటు హక్కును ఈ కార్యక్రమంలో పొందవచ్చు అని తెలియజేశారు, స్థానిక ఓటర్లు బిఎల్ఓ లకు సహకరిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, బిఎల్ఓ నుర్నంపల్లి నర్సమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి








**బషీరాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన సిరెల్లి (డీలర్) అనంతమ్మ కుమారుడు సిరెల్లి అనూష మాధవరెడ్డి (రాజు) కూతుర్లు భావనరెడ్డి, వందన రెడ్డి (పుట్టులే), నూతన వస్త్రాలంకరణ మహోత్సవం, వేడుకలు గురువారం తాండూర్ లోని వెంకోబా ఫంక్షనాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే, చిన్నారులు ఆరోగ్యంగా, ఆనందంగా, ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, కర్ణం పురుషోత్తం, బాల్ రెడ్డి, బషీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, పి శ్రీనివాసరెడ్డి, జగదీశ్వరయ్య, పట్లోళ్ల నర్సింలు, వెంకటరెడ్డి,డి సోం శేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పి నరేందర్ రెడ్డి, బంధువులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రగతి నగర్ కూరగాయల మార్కెట్ అంశంపై కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసిన మార్కెట్ యాజమాన్యం



**కత్బుల్లాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి)** బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రగతి నగర్ కూరగాయల మార్కెట్ యాజమాన్యం మరియు స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి మార్కెట్ నిర్వహణపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రస్తుతం మార్కెట్ నిర్వహిస్తున్న ప్రాంతంలో పెద్దగా ట్రాఫిక్ సమస్యలు లేవని, ప్రగతి స్కూల్ మెయిన్ రోడ్ వద్ద మార్కెట్ నిర్వహిస్తే ట్రాఫిక్ మరియు ప్రమాదాల అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత, వ్యాపారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే మార్కెట్ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ భాయ్, ప్రశాంత్, ఆంజనేయులు, కృష్ణ రెడ్డి, భాస్కర్, మాణిక్యం, చిన్న ఆంజప్ప, బురాన్, లాల్ మొహమ్మద్, జహంగీర్, లక్ష్మి, నాగ లక్ష్మి, కుమారి, రాము, మహాలక్ష్మి, మేరి కుమారి పాల్గొన్నారు.

# జేయూఎంపీకి ఎన్పీసీఐ ఆమోదం : యూపీఐ సేవల ప్రారంభం

jUMPP

**హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** ఏఐ ఆధారిత సంభాషణాత్మక ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ జేయూఎంపీకి, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్పీసీఐ) నుంచి థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్(టీపీఏపీ)గా ఆమోదం పొందిన తర్వాత తన యాప్‌లో యూపీఐ చెల్లింపు సేవలను ప్రారంభించినట్లు జేయూఎంపీ వ్యవస్థాపకుడు, సీఈఓ సర్వజీత్ సింఘ్ విర్క్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దీంతో వినియోగదారులు యూపీఐ ద్వారా వ్యక్తిగత డబ్బు బదిలీలు, వ్యాపార చెల్లింపులు, బిల్ పేమెంట్లు, మొబైల్ రీచార్జ్‌లతో పాటు డిజిటల్ గోల్డ్, మ్యూచువల్ ఫండ్స్, ఎస్ఐపీల వంటి పెట్టుబడి సేవలను ఒకే యాప్‌లో వినియోగించు కోగలరని తెలిపారు. యూపీఐ సేవల ఏకీకరణతో భారతీయ వినియోగ దారులకు మరింత సులభమైన, తెలివైన, సమగ్ర ఆర్థిక అనుభవాన్ని అందించే దిశగా కీలక ముందడుగు వేసినట్లు తెలిపారు. ఏఐ, డిజిటల్ చెల్లింపుల కలయికతో దేశంలో ఆర్థిక సమగ్రతను మరింత వేగవంతం చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

# కేడీకే సాఫ్ట్ వేర్‌కు బోమన్ ఇరానీ ప్రచారం



**హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** 22 ఏళ్ల చరిత్ర గల కేడీకే సాఫ్ట్ వేర్ భారత కాంప్లయన్స్ రంగం ఏఐ, క్లౌడ్, అనుసంధానిత ప్లాట్‌ఫారమ్‌లతో కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ప్రముఖ నటుడు బొమన్ ఇరానీతో కలిసి కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించినట్లు కేడీకే సాఫ్ట్ వేర్ వ్యవస్థాపకుడు, ఎండీ కపిల్ గోయల్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంప్లయన్స్ ఇకపై కేవలం ఫైలింగ్‌లకే పరిమితం కాకుండా వ్యూహాత్మక వ్యాపార సామర్థ్యంగా మారుతోందన్నారు. కేడీకే యొక్క ఏఐ–సామర్థ్యంతో కూడిన స్పెక్ట్రమ్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ జీఎస్టీ, టీడీఎస్, ఆదాయ పన్ను, నోటీసులు, లిటిగేషన్ మేనేజ్‌మెంట్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్, బిల్లింగ్, టాస్క్, ప్రాక్టీస్ మేనేజ్‌మెంట్‌ను ఒకే వేదికపై అందిస్తుందని తెలిపారు. బోమన్ ఇరానీ మాట్లాడుతూ వ్యాపారాలు, పన్ను నిపుణులు, ఫైనాన్స్ బృందాలు డిజిటల్ యుగంలో మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఈ ప్రచారం దోహద పడుతుందని అన్నారు.

# జీస్కేల్ ఎనర్జీలో ఎస్ఈటీఎల్ 51 శాతం వాటా కొనుగోలు




హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) : స్టాండర్డ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్(ఎస్ఈటీఎల్) కృత్రిమ మేధస్సు(ఏఐ) డేటా సెంటర్ ఇంజినీరింగ్ రంగంలో ప్రవేశిస్తూ జీస్కేల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ లో గరిష్ఠంగా 51 శాతం మెజారిటీ వాటాను కొనుగోలు చేయనున్నట్లు ఎస్ఈటీఎల్ ఎండీ నాగేశ్వర్ రావు కందుల గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొనుగోలుకు తొలి దశలో సుమారు రూ.190 కోట్లు, మొత్తం విస్తరణ ప్రణాళికకు సుమారు రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఫార్మా, రసాయన రంగాల్లో ఉన్న ఇంజినీరింగ్ అనుభవాన్ని ఏఐ డేటా సెంటర్ మౌలిక సదుపాయాల రంగానికి విస్తరించడం సహజమైన తదుపరి అడుగని తెలిపారు. జీస్కేల్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కాసు బ్రాహ్మరెడ్డి నాయకత్వంలో సంస్థ కొనసాగుతుందని తెలిపారు. ఎస్ఈటీఎల్ వ్యూహాత్మక మార్గదర్శకత్వం, మూలధనం, తయారీ సామర్థ్యాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

# మహిళలు ప్రభుత్వాలకే పన్నులు కట్టే స్థాయికి ఎదగాలి

.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూన్ 25.(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులైన మహిళా సోదరీమణులకు పంపిణీ చేస్తున్న చీరలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం మారేడ్‌పల్లి క్రికెట్ గ్రౌండ్‌లో మెప్మా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మోండా డివిజన్ పరిధిలోని మహిళలకు స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మహిళా సోదరీమణులకు ప్రభుత్వం అందిస్తున్న చీరలు వారికి మరింత గౌరవం తెచ్చేలాగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని,గత ప్రభుత్వంలా నాసిరకం చీరలను పంపిణీ చేసి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలను మాత్రమే అందిస్తోందని స్పష్టం చేశారు.మహిళలు ప్రభుత్వాలపై ఆధారపడకుండా, ప్రభుత్వాలకే పన్నులు కట్టే స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని ఇటీవలే 553 బస్సులను మహిళల ద్వారా ఆర్టీసీకి అద్దెకు ఇప్పించిందని,మహిళా సంఘాలకు గతంలో 5 లక్షలు ఇచ్చే రుణాన్ని 10 లక్షలకు పెంచిందని,రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తోందని,మహిళా సంఘాలు గ్రూపులుగా వ్యాపారం చేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వం ప్రోత్సహించి వ్యాపారవేత్తలుగా అవకాశాలు కల్పిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్ రావు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు నరసింహా, దయాకర్, ఆర్పీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, వైష్ణవి యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, గణేష్ టెంపుల్, సుబ్రహ్మణ్య స్వామి టెంపుల్ ల మాజీ ఛైర్మన్లు ప్రభాకర్ యాదవ్, రేపాల వెంకటేశ్వర్లు, స్థానిక మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి.. బంగారు భవిష్యత్తును నిర్మించుకోండి: ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు



**బోయిన్ పల్లి, జూన్ 25.(ప్రజా జ్యోతి):** మత్తు పదార్థాలు యువత జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తాయని, విద్యార్థులు వాటికి దూరంగా ఉంటూ విద్య, క్రమశిక్షణ, ఆరోగ్యానికే ప్రాధాన్యం ఇవ్వాలని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఓల్డ్ బోయిన్‌పల్లిలోని లిటిల్ రోజ్ కాన్వెంట్ హై స్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చట్టాలను గౌరవించి సమాజానికి ఆదర్శ పౌరులుగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు మాట్లాడుతూ, నేటి యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అవగాహన కార్యక్రమానికి సహకరించిన లిటిల్ రోజ్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి అల్తాఫ్, కరస్పాండెంట్ జాకీయా సుల్తానాలను ఇన్స్పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో కూడా ప్రతి విద్యాసంస్థలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీబీజీ శ్రీనిధి యూనివర్సిటీ టీజీ20 లీగ్-26కు అసోసియేట్ స్పాన్సర్




**హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** భారతదేశంలోని ప్రముఖ ప్లాట్ డెవలపర్ బీబీజీ, శ్రీనిధి యూనివర్సిటీ టీజీ–20 లీగ్ 2026కు అసోసియేట్ స్పాన్సర్‌గా 'బీబీజీ ప్లాట్ పండగ' ప్రచారంతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు బీబీజీ చైర్మన్, ఎండీ మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ జూన్ 20 నుంచి జూలై 12 వరకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, ఉప్పల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాడికి 'గేమ్ ఛేంజర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. బీబీజీ సేవా విభాగం బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా 4.8 లక్షలకుపైగా బాలికలకు విద్యా సహాయం అందించినట్లు వెల్లడించారు.

# ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

.ప్రకాశ్ నగర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు

. పాదచారులకు సౌకర్యవంతమైన మార్గం ఏసిపి శంకర్ రాజ్







**బోయిన్ పల్లి,జూన్25.(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్–1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ సూచనలతో గురువారం బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రకాష్ నగర్ ప్రాంతంలో అక్రమ ఆక్రమణలు, ఫుట్‌పాత్‌లపై ఉన్న అడ్డంకుల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ట్రాఫిక్ త్రిముల్గెర్రీ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఫుట్‌పాత్‌లు, ప్రజా ప్రదేశాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన అనధికార నిర్మాణాలు, వ్యాపార సామగ్రి, ఇతర అడ్డంకులను అధికారులు తొలగించారు.దీంతో పాదచారులు, వాహనదారులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజా రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. నగరంలో ట్రాఫిక్ అంతరాయానికి కారణమవుతున్న అక్రమ ఆక్రమణలపై భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# చిదంబరం ఆణి తిరుమంజనోత్సవంలో తెలంగాణ కళాకారుల భక్తి సమర్పణ



**హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** చిదంబరంలోని శ్రీ నటరాజ స్వామి దేవాలయంలో జరిగిన ఆణి తిరుమంజన మహోత్సవాల్లో తెలంగాణకు చెందిన 50 మందికి పైగా కళాకారులు సంగీత, నృత్య, సాహిత్య కార్యక్రమాలతో భక్తి సమర్పణ చేశారు. నటరాజ ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఎన్.డి.నటరాజ దీక్షితార్ ఆశీస్సులతో, పద్మశ్రీ డా.యల్లా వెంకటేశ్వరరావు సమక్షంలో గోడి విజయతా దేవి, గోడి సతీష్ రెడ్డి ఈ బృందానికి నాయకత్వం వహించారు. జ్యోతి రెడ్డి నేతృత్వంలోని జ్యోతి కళాక్షేత్రం స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ కూచిపూడి నాట్యార్పణ, భారతి పొలాకి ఆధ్వర్యంలోని రాగ మ్యూజిక్ అకాడమీ కర్ణాటక సంగీత కచేరీ విశేష ఆదరణ పొందాయి. పి.సూర్య నారాయణ రచించిన 'భాసురి' సంగీత గ్రంథాన్ని డా.యల్లా వెంకటేశ్వరరావు ఆవిష్కరించి తొలి ప్రతిని చిదంబరేశ్వరునికి సమర్పించారు. డా.యల్లా వెంకటేశ్వరరావు మద్దెల పూజ, శివతాండవంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా, గీత, కాళీ ప్రసాద్, సీతాపతి రావు సంగీత సహకారం అందించారు. కూచిపూడి ప్రదర్శనల్లో అదిత్రి, హర్షిత, తన్వి, తనుశ్రీ, యువశ్రీ, గోడి అనఘాదేవి, తులసి రెడ్డి కోలన్, దేవాంశ, మిధున, చిన్మయి, జశ్విత, మన్విత, తార, లలిత శ్రీ, సహస్రుత, వైష్ణోదేవి పాల్గొన్నారు. గోడి విజయతా దేవి సమర్పించిన 'చిదంబర నటం' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి జ్యోతి రెడ్డి(నట్టువాంగం), మంత శ్రీనివాస్(గానం), ఎం.చంద్రకాంత్(మృదంగం), మాస్టర్ మంత భరద్వాజ్(వేణువు) సహకరించారు. ఈ సందర్భంగా గురు జ్యోతి రెడ్డిని డా.యల్లా వెంకటేశ్వరరావు సన్మానించగా, పాలగిరి వేదవ్యాస్ రెడ్డి, పాలగిరి వినయాదేవి, తులసి రెడ్డి కోలన్ సహకారంతో డా.యల్లా వెంకటేశ్వరరావుకు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. కార్యక్రమ విజయానికి ప్రవీణ్ సర్వా, కీర్తన, లక్ష్మణ్ తదితరులు సహకరించారు.

# మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారతకు సీఎం రేవంత్ రెడ్డి తోడ్పాటు

**మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్**



**కత్బుల్లాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి)** మహిళల తోబుట్టు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అన్న మహిళా శక్తిని గుర్తించిన కాంగ్రెస్ ప్రజా పాలన కాంగ్రెస్ నాయకు రాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ మగ్దుమ్ నగర్ లో డ్వాక్రా సంఘ మహిళల కు ప్రభుత్వం చీరలు పంచే కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ సమాఖ్య అధ్యక్షురాలు గూడవరం ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే మహిళా శక్తిని గుర్తించి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆత్మగౌరవంతో జీవించాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అండగా తోబుట్టుగా నిలబడ్డాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పాన్ని మనం మహిళలందరము విజయవంతం చేయాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చీరల పంపిణీలో నాణ్యత అవినీతి జరిగిందని ఇచ్చిన చీరలు ఎవరు కూడా కట్టలేదని గుర్తు చేశారు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాణ్యమైన చీరలు మహిళలకు అందిస్తూ ఆత్మగౌరవాన్ని పెంచారని ప్రతి మహిళకు తోబుట్టుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబడి చీరలు అందిస్తున్నారు మహిళలు స్వయం ఉపాధి తో జీవించాలని ఆర్టీసీ బస్సులకు యజమాన్యురాలుగా వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారని మహిళలను శక్తివంతులుగా చేయాలని తోబుట్టుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సంకల్పమును ప్రతి మహిళా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ పి పరకాల సత్యలక్ష్మి డ్వాక్రా సంఘ సభ్యులు గూడ నిర్మల దూల స్వర్ణలత యాదమ్మ లక్ష్మీ శోభ తల్లు పాల్గొని చీరలు చూచి సంతోషపడినారు

# గల్లంతైతే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది: ఎమ్మెల్యే శ్రీగణేష్

వార్డు--2లో ఎస్ ఐ ఆర్ హెల్ప్‌డెస్క్ ప్రారంభం

ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలని పిలుపు



**బోయిన్ పల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు--2లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బి ఎల్ ఏ హెల్ప్‌డెస్క్‌ను ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకుని తప్పులు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని సూచించారు. "ఒక్క ఓటు గల్లంతైనా మీ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది" అని పేర్కొంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడి ఓటు నమోదు కోసం బి ఎల్ ఏ లు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

# డ్రగ్స్‌ను నిర్మూలించడం మనందరి బాధ్యత

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో అవగాహన**



**హైదరాబాద్ :** యువతరం ఒక లక్ష్యం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగాలని అప్పుడు ఉన్నతంగా ఎదుగుతారని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. గోషామహల్ మైనారిటీ గురుకులంలో తెలంగాణ ఈగల్ సహకారంతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో సే నో టు డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హబీబ్ నగర్ సిఐ పురుషోత్తం మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల ఆరోగ్యం రోజురోజుకు క్షీణించి, బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. విద్యార్థులు ఏలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా, చెడు ఆలోచనల వారు తారసపడితే తమకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళి గౌడ్, ప్రిన్సిపాల్ ఖాజా జమాల్ అహ్మద్, ముందడుగు కో ఆర్డినేటర్స్ కొన్నె దేవేందర్, రాజామ్మద్, వంశీకృష్ణ, అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు డివిజన్లలో ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం





**అల్వాల్ జూన్ 25 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం, తుర్కపల్లి , సుభాష్‌నగర్ ప్రాంతాల్లో ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమం మల్కాజ్‌గిరి ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి ఇన్‌చార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆర్థిక భద్రత, సామాజిక సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పథకాల అమలుకు స్థానిక నాయకత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని 190, 191, 192, 193, 194 డివిజన్లలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని చీరలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు మరోసారి స్పష్టం చేశారు.

# లక్ష్మీనగర్‌లో రూ.54 లక్షల సీవరేజ్ లైన్ పనులకు శంకుస్థాపన



**అల్వాల్ జూన్ 25 ప్రజా జ్యోతి** ప్రాంత ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అల్వాల్ లొత్కుంట పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో రూ.54,00,000 వ్యయంతో చేపట్టనున్న కొత్త సీవరేజ్ లైన్ నిర్మాణ పనులకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. కాలనీలో చాలా కాలంగా నెలకొన్న మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ఈ సీవరేజ్ లైన్ నిర్మాణం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. లక్ష్మీనగర్ కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు. వారు ఈ అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీఆర్ఎస్ వైపు కాంగ్రెస్, బీజేపీ నేతల అడుగులు

**కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న బాకారం ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి**



**మొయినాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ పార్టీ విస్తరణలో భాగంగా పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు గులాబీ గూటికి చేరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,సమక్షంలో బాకారం జాగీర్ గ్రామ ఉపసర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి సుభాష్ చంద్రబోస్ రెడ్డి, బీజేపీ మాజీ వార్డు సభ్యుడు సిరిగిరి మంద కృష్ణ మాదిగ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ నూతనంగా చేరిన నాయకులకు పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నాయకత్వంపై విశ్వాసంతో పాటు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి తమ వంతు పాత్ర పోషిస్తామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని, ఆ స్ఫూర్తితోనే తాము గులాబీ జెండా కింద పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన నాయకులకు అభినందనలు తెలియజేశారు. పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే సహకారంతో మరింత గ్రామాభివృద్ధి

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం రాము



**యాచారం, జూన్ 25 (ప్రజాజ్యోతి):** గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం రాము, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే.. సీసీ రోడ్లకు, డ్రైనేజీలకు, కమ్యూనిటీ భవనాలకు రూ.6 కోట్ల 65 లక్షల నిధులు మంజూరు చేశారు. నిధుల్లో భాగంగా యుజిడీ పనుల్ని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీల పేరుతో మోసం.. హామీలు హుష్‌కాకి!

-మొదటిపేజీ తరువాయి

చందన్‌వెల్లి, సీతారాంపూర్ పారిశ్రామిక పార్కుల ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకొచ్చామని తెలిపారు. రైతు బంధు అంశంపై స్పందించిన కేటీఆర్.. "తెలంగాణలో రైతు బంధు బంద్ అయింది.. రాహుల్ బంధు ప్రారంభమైంది" అంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై విమర్శలు చేస్తూ.. రజినీకాంత్ డైలాగులతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని, నటనతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ అప్పులపై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్.. తమ పాలనలో చేసిన అప్పులు, వాటి వినియోగంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో తీసుకున్న ప్రతి రూపాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకే వినియోగించామని అన్నారు."కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం.. 2029లో బీఆర్ఎస్ విజయం ఖాయం" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. సర్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ బి ఎల్ వోలు జాగ్రత్తగా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పట్లొల్లా కార్తీక్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, పట్నం అవినాష్ రెడ్డి, రాంబాబు యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలను అందించాలి



**యాచారం, జూన్ 25 (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో ఉన్న రోగులు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆయన స్థానిక సిపిఎం శ్రేణులతో కలిసి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల్ని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయని రోగులు తమ దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. ఆస్పత్రి సిహెచ్సిగా అప్ గ్రేడ్ అయినా ఆసుపత్రిలో రోగుల కోసం మెరుగైన వసతులు లేవన్నారు. కొన్ని సమయాల్లో వైద్యం కోసం వచ్చిన రోగులు వైద్యం కోసం వైద్యులు వచ్చేంతవరకు ఎదురుచూపులు తప్పడం లేదని వైద్యులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలపాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో అన్ని వసతులు అసౌకర్యంగా ఉన్నాయని అన్నారు. గతంలో మెరుగైన సౌకర్యాలు ఉండి 30 పడకల ఆసుపత్రిలో అన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేవని కాల క్రమేణా వైద్య సౌకర్యాల స్థాయి తగ్గుముఖం పడుతూ వస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయగా నిధులు సక్రమంగా వినియోగించకుండా అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. పై పెచ్చు నిధుల్ని పక్క దారి పట్టించారని చెప్పారు. తాత్కాలికంగా ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ. 50 లక్షలు దుబారా ఖర్చులు చేశారని ఆసుపత్రి అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదన్నారు. ఈ విషయమై కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాల్సి ఉండగా వైద్యులు సరైన సమయానికి రాకపోగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రాత్రి వేళల్లో వైద్యం కోసం వచ్చిన రోగులకి ఏ ఒక్క వైద్యులు అందుబాటులో లేని దుస్థితి నెలకొందన్నారు. వైద్య సేవల విషయం అలా ఉంచితే ఆసుపత్రిలో రోగులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ మంత్రి ఈ హాస్పిటల్ ని సందర్శించి వెంటనే నిధులు కేటాయించాలని అన్నారు యూజీడి సమస్యతోపాటు ఆసుపత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని దానికి కావాల్సిన నిధులు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. సమస్యల్ని పరిష్కరించని క్రమంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన బాట తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, కార్యవర్గ సభ్యులు బోడ సామిల్, డి రామచందర్, డి. జగదీష్, కందుకూరి జగన్, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య, ఎస్ చందు నాయక్, మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య ఉడుతల జంగయ్య మండల బాల్రాజ్ కావాలి జగన్ డి పెద్దయ్య కేతావ నాయక్ విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమం



**అల్వాల్, జూన్ 25 ప్రజా జ్యోతి** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అల్వాల్‌లోని అభ్యాస జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి నివారణ అవసరం, అలాగే మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక స్థితిపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడి శాశ్వత నష్టం కలిగే అవకాశం ఉందని వివరించారు. అలాగే మాదకద్రవ్యాల బానిసత్వం విద్యార్థుల ఏకాగ్రత, విద్యా ప్రగతిని దెబ్బతీసి, చదువు మధ్యలోనే మానివేసే పరిస్థితులకు దారితీస్తుందని తెలియజేశారు. మాదకద్రవ్యాల స్వాధీనం, వినియోగం లేదా విక్రయం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, అరెస్టు మరియు నేర చరిత్ర నమోదయ్యే అవకాశముందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కొందరు మాదకద్రవ్యాల విక్రేతలు యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాలను చాక్లెట్లు, క్యాండీలు లేదా ఇతర హానిరహిత వస్తువుల రూపంలో అందించే ప్రయత్నాలు చేస్తారని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం లేదా అనుమానాస్పద కార్యకలాపాలను గోప్యంగా తెలియజేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1908 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, తమవిద్యాసంస్థను మరియు సమాజాన్ని మాదకద్రవ్య రహితంగా ఉంచేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని అల్వాల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# డప్పు కరంచంద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బీఆర్ఎస్ నాయకుడి మృతికి సంతాపం తెలిపిన పార్టీ శ్రేణులు**

**కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని సవిత ఇంద్రారెడ్డి హామీ**



**మొయినాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు డప్పు కరంచంద్ గురువారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో మృతి చెందడం పట్ల పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కరంచంద్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డప్పు కరంచంద్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడని, సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దమంగళారం మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి, కొత్త నరసింహారెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, ఎండి రఫ్ బాయ్, మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు కరంచంద్ కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతిని తెలియజేశారు. గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కరంచంద్ సేవలను ఈ సందర్భంగా పలువురు నాయకులు స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఉప్పల్ భగాయత్ కు భారీగా వరాలు

**ఇచ్చిన మాట నిలుపుకున్న సీఎం రేవంత్ రెడ్డి**

**రూ.38.85 కోట్ల నిధులు మంజూరు**

**ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జూన్ 25,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి భారీగా నిధులు మంజూరు చేశారు. ఏకకాలంలో 8 పనులకు, రూ.38.85 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఇటవల ఎంఎంసీ కార్యాలయ నిర్మాణ భూమి పూజకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి గారికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి భగాయత్ లోని సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఉప్పల్ భగాయత్ లోని హెచ్ ఎం డీ ఏ లే అవుట్ లో చాలా ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న పనులకు భారీగా నిధులను కేటాయించారు. నిధుల కేటాయింపు విషయంలో ప్రత్యేక చొరవ చూపిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

మంజూరైన నిధులు.. పనుల వివరాలు,

ఇరిగేషన్ నాలా నుండి మూసీనది వరకు వరద తరలింపుకు డ్రైన్ నిర్మాణం కోసం రూ.5.80 కోట్లు మంజూరు

రోడ్ నెం.55లో సీవరేజ్ వాటర్ డ్రైన్ నిర్మాణం కోసం రూ.3.00 కోట్లు మంజూరు

భగాయత్ కమాన్ నుండి రోడ్ నెం.44 సీవరేజ్ వాటర్ డ్రైన్లి – రూ.5.00 కోట్లు మంజూరు

రోడ్ నెం.44 నుండి నాలా వరకు సీవరేజ్ వాటర్ డ్రైన్ రూ.5.80 కోట్లు మంజూరు

రోడ్ నెం.22 సీవరేజ్ వాటర్ డ్రైన్ ఇరిగేషన్ నాలా నుండి మూసీ వరకు – రూ 5.80 కోట్లు

రోడ్ నెం.6 ఫేజ్–2 సీవరేజ్ వాటర్ డ్రైన్ రూ.3.00 కోట్లు మంజూరు,

ఫుట్‌పాత్‌ల అభివృద్ధి రోడ్ నెం.48, 22, 55 ట మెయిన్ రోడ్ – రూ.5.50 కోట్లు మంజూరు,

యువతకు కానుక ఉప్పల్ భగాయత్ ఫేజ్–× లే అవుట్‌లో బేబీ పూల్, స్విమ్మింగ్ పూల్, ట్రిపుల్ జంప్, ఎయిర్ రైఫిల్ మరియు ఎయిర్ పిస్టల్ సౌకర్యాలతో బహుళ క్రీడా సముదాయం (మల్టీ స్పోర్ట్స్ అరేనా) నిర్మాణం కోసం రూ.4.95 కోట్లు మంజూరు

# గొల్లపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ

**హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ**



**కొత్తూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్ధులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొడ్రాయి పండుగ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామం పాడిపంటలతో, పశుపక్ష్యాదులతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ఎలాంటి అనర్థాలు దరిచేరకుండా అమ్మవారు కాపాడాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు

**-- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



ప్రజల్ని తప్పుదారి పట్టించే కాంగ్రెస్, బి ఆర్ ఎస్ మాటలు నమ్మొద్దన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు. హైదరాబాద్ నాంపల్లిలోని గన్ ఫౌండ్రీ ఏరియాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వర్యంలో ఎస్?ఐఆర్? ప్రక్రియను పరిశీలించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కొనసాగుతున్న విధానాన్ని అధికారులతో మాట్లాడి అడిగి తెలుసుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య.స్థానికులతో మాట్లాడి ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై కాంగ్రెస్,బిఆర్ఎస్ సృష్టిస్తున్న అపోహలు నమ్మొద్దని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు.

# గుండ్లపోచంపల్లి విజ్ఞాన్ పాఠశాల బరితెగింపు






**అనుమతులు లేకున్నా అదనపు తరగతుల నిర్వహణ**

**- విద్యాశాఖ నిబంధనలు డోంట్ కేర్ అంటున్న ప్రైవేట్ పాఠశాలలు**

**- నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు?**

**- వ్యాపారానికి కేంద్రంగా సరస్వతి నిలయాలు**

**మేడ్చల్, జూన్ 25 (ప్రజాజ్యోతి):** పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎగిరి ఎగిరి దుంకింది అన్న చందంగా ఉంది మేడ్చల్ మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాల విద్యాసంస్థల వ్యవహారం. ప్రైవేటు పాఠశాలల బరితెగింపుకు అడ్డుకట్ట వేయాల్సిన విద్యాశాఖ అధికారులు కనీసం నామమాత్రంగా కూడా పర్యవేక్షణ చేపట్టడం లేదని, విద్యాశాఖ అధికారులు పూర్తిగా నిద్రమత్తులో ఉన్నారని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అమాయకపు విద్యార్థి, విద్యార్థినుల తల్లిదండ్రులే లక్ష్యంగా పలు కార్పొరేట్ సహా చిన్న స్థాయి విద్యాసంస్థలు సైతం విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు తూట్లు పొడుస్తూ ఒక్కో రకంగా సరస్వతి నిలయాలను కార్పొరేట్ వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులచే పాఠ్యపుస్తకాలు, ఏక రీతి దుస్తులు, ఇతరేతర వస్తువులకు గాను బలవంతంగా కొనుగోలు చేయాలని ఎలాంటి ఒత్తిడిలు చేయొద్దని స్పష్టంగా ఉన్నప్పటికీ, పలు పాఠశాలలు మాత్రం వారి పాఠశాలల లోపల విద్యా బోధన చేయాల్సింది పోయి పుస్తకాలు, ఏకరితి దుస్తుల వ్యాపారానికి తెర లేపారని, వీటిని విద్యాశాఖ అధికారులు పూర్తి పర్యవేక్షణ జరిపి, విద్యాహక్కు చట్టం ప్రకారం సదరు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 వ సంవత్సరంలోనే విద్యార్థుల తల్లిదండ్రులను స్కూల్ యూనిఫామ్ లు, పుస్తకాలు, ఇతర ఉపయోగపడే వస్తువులను బలవంతంగా కొనుగోలు చేపించరాదని స్పష్టమైన సర్క్యులర్లను జారీ చేసింది. ఇదిలా ఉంటే పలు పాఠశాలలు విద్య బోధన చేపట్టడమేమో కానీ పాఠశాలల పేరిట కార్పొరేట్ వ్యాపారాలకు తెరలేపాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ విభాగ్ కన్వీనర్ వెరిగుడ్ నాగేష్ ఆరోపించారు. పలు పాఠశాలలు ఏకంగా ఒక అడుగు ముందుకేసి విద్యాశాఖ నిబంధనలకు పాతరేస్తూ నిబంధనలను ఉల్లంఘించి అనుమతులకు మించి అదనపు తరగతుల అక్రమ అడ్మిషన్లు చేపట్టడమే కాకుండా తరగతులు నిర్వహించడం గమనారహమని సదర్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని పలువురు అసలం వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను విద్యాశాఖ అధికారులు అరికట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

**జీవో నంబర్ 11 2019 ఏం చెబుతుంది!**

ప్రైవేట్ స్వయం సహాయక పాఠశాలలు పుస్తకాలు, నోట్‌బుక్‌లు, యూనిఫాం, బూట్లు, బ్యాగులు వంటివి పాఠశాల ప్రాంగణంలోని నిర్దిష్ట విక్రేతల నుండి కొనుగోలు చేయమని తల్లిదండ్రులను బలవంతం చేయలేవు. ప్రభుత్వ ఆర్డర్లను, విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఆయా విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని, సదరు సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**గుండ్లపోచంపల్లి విజ్ఞాన్ పాఠశాల బరితెగింపు!**

మేడ్చల్ మండల పరిధిలోని గుండ్లపోచంపల్లిలో ఉన్నటువంటి గత సంవత్సరం ప్రారంభమైన విజ్ఞాన్ పాఠశాల బరితెగింపు అంతా ఇంతా కాదని అర్థమవుతుంది. విద్యాశాఖ నుండి ఏడవ తరగతి వరకు అనుమతులు పొందిన యాజమాన్యం నిబంధనలకు నీళ్లు పోస్తూ అదనపు తరగతులు నిర్వహించడమే కాకుండా ఏకరితి దుస్తులు, పాఠ్యపుస్తకాలు సహా బెల్టు, బూట్లు, సాక్సులు అమ్ముతూ పాఠశాలలోనే వ్యాపారం చేపడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలకు వేలు దండుకుంటూ ఎమ్మార్పీ ధరలకు మాత్రమే పుస్తకాలను విక్రయించుకునే వీలుంది, అయితే పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు లేకుండా ఇష్టార్ ఇచ్చిన పుస్తకాలు, ఎకరితి దుస్తుల అమ్మకాలు జరుపుతూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇదిలా ఉంటే నివాసం ఉండే ఇంట్లో పాఠశాల నిర్వహిస్తూ యాజమాన్యం విద్యార్థుల తల్లితండ్రుల కష్టార్ జీతాన్ని సొమ్ము చేసుకుంటున్నారని పలువురు మండిపడుతున్నారు. వ్యక్తులు నివాసం ఉండేందుకు నిర్మించిన ఇంటిలో తరగతి గదులలో ఎలాంటి వెంటిలేషన్ లేకుండా, సరైన సదుపాయాలు కల్పించకుండా విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పలువురు చెబుతున్నారు. ఇదే విషయమై విద్యాశాఖ అధికారులు సదర్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**నిబంధనలు డోంట్ కేర్!**

విద్యాహక్కు చట్టం నిబంధనలు ఉల్లంఘిస్తే, మొదట 50వేల రూపాయల జరిమా, తదుపరి సదర్ పాఠశాల అనుమతుల రద్దు, మూడవసారి కూడా నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని నిబంధనలు ఉన్నప్పటికీ.. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఆ నిబంధనలు డోంట్ కేర్ అంటూ ఇష్టానికి వ్యవహరిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఆగడాలపై విద్యాశాఖ విజిలెన్స్ అధికారులు ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# శేరిలింగంపల్లి డివిజన్ లో ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రారంభం

**-బిఎల్ఓలతో కలిసి బీఆర్ఎస్ నేత గుర్ల తిరుమలేష్ ఇంటింటి సర్వే**



**శేరిలింగంపల్లి,జూన్ 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురువారం శేరిలింగంపల్లిలో అధికారికంగా మొదలైంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గుల్మార్ పార్క్,నేతాజీ నగర్,డాక్టర్స్ కాలనీ ప్రాంతాల బూత్ లెవల్ అధికారులు బిఎల్ ఓలతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు గుర్లా తిరుమలేష్ గుల్మోహర్ పార్క్ లైబ్రరీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ యొక్క వివిధ అంశాలపై వివరంగా చర్చించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సరిచూడడం,అర్హులైనవారిని చేర్చడం,మృతులు,వలస వెళ్లినవారు,డూప్లికేట్ పేర్లు తొలగించడం వంటి కార్యక్రమాలను సమీక్షించారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ఈ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజల సహకారం కీలకమని తిరుమలేష్ అన్నారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ అధికారులు తమ సమస్యలు, సవాళ్లను వివరించగా,వాటిని పరిష్కరించడానికి అన్ని విధాల సహకరిస్తామని తిరుమలేష్ హామీ ఇచ్చారు. ప్రజలు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందా లేదా అని తనిఖీ చేసుకోవాలని,ఏవైనా మార్పులు, సవరణలు ఉంటే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది. ఆ తర్వాత డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసి,క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్ స్వీకరించి,అక్టోబర్ 1న ఫైనల్ జాబితా వెలువరించనున్నారు.

# ఫెవికాల్ ఛాంపియన్ గ్రూప్ ఆధ్వర్యంలో అభి సాయి దత్త అనాధ ఆశ్రమ పిల్లలకు యూనిఫామ్ షూస్ సాక్స్ పంపిణీ

ముఖ్యఅతిథిగా మార్నేని ఫణీంద్ర

**ఉప్పల్,జూన్25,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో ఉప్పల్ ఫెవికల్ ఛాంపియన్ గ్రూప్ వారి సౌజన్యంతో అభిసాయి దత్త ట్రస్ట్ విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలు, షూస్, సాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్ బానోత్ ఉప్పల్ డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బాజా జయరాం ఉప్పల్ ఫెవికల్ క్లబ్ అధ్యక్షులు రమేష్ చారి ఉపాధ్యక్షులు సత్యనారాయణ చారి,సధానంద్ చారి , క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం




చేశారు. ఈ సందర్భంగా మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ సేవే పరమో ధర్మః, సమాజ సేవలో ముందుండే ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయాధికారి రవినాథ్**

**రైతు భరోసాకు కొత్త దరఖాస్తుల ఆహ్వానం**



**యాచారం, జూన్ 25 (ప్రజాజ్యోతి):** రైతు భరోసాకు కొత్త దరఖాస్తులు చేసుకోవాలని ఇందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రవినాథ్ తెలిపారు. వానాకాలం రైతు భరోసా 2026కు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు తమ దరఖాస్తులు సమర్పించాలని చెప్పారు. కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు, డిజిటల్ సంతకాలు అయినవారు, ఇంతకుముందు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చినా దరఖాస్తు చేసుకొని వారు, బ్యాంకు ఖాతా మార్చాల్సిన రైతులు రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంటు, రైతు భరోసా దరఖాస్తు వీటన్నిటినీ జత చేసి ఆయా గ్రామాల్లోని వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులను సమర్పించాలని చెప్పారు. రైతులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## బిజినెస్

# ఉదయం భారీ లాభాలతో ప్రారంభమైన మార్కెట్‌లు.. చివరలో అమ్మకాల దెబ్బ..!



ఇవాళ స్టాక్ మార్కెట్‌ల ట్రేడింగ్ ప్రారంభంలోనే మంచి ఊపు కనిపించింది. కానీ చివరకు అమ్మకాల ఒత్తిడి పెరగడంతో లాభాలు గణనీయంగా తగ్గాయి. ఐటీ మెటల్ ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లలో విక్రయాలు పెరగడం మార్కెట్‌పై ప్రభావం చూపింది. అయినప్పటికీ సెన్సెక్స్ నిఫ్టీ స్వల్ప లాభాలతో ముగిశాయి. నిఫ్టీ 34 పాయింట్లు పెరిగి 24,056 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 109 పాయింట్లు లాభపడి 77,100 వద్ద స్థిరపడింది. ఓఎన్‌జీసీ, పవర్‌గ్రిడ్, హిందాల్కో షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు ఆటో, ఎఫ్ఎంసీజీ రంగాలకు చెందిన షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 0.55 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.47 శాతం చొప్పున నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే మెటల్ సూచీ అత్యధిక నష్టాలు నమోదు చేసింది. ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు కూడా ఒత్తిడికి గురయ్యాయి. చమురు ధరలు తగ్గడం రూపాయికి మద్దతు ఇచ్చినప్పటికీ, మార్కెట్‌లో కొనుగోళ్ల ఉత్సాహాన్ని కొనసాగించడానికి అది సరిపోలేదని నిపుణులు పేర్కొన్నారు. తొలి త్రైమాసిక ఫలితాలపై ఉన్న ఆందోళనలు, వర్షాకాల పరిస్థితులు సమీప కాలంలో మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసే అవకాశముందని అభిప్రాయపడ్డారు.

## భీమ్ యాప్ కొత్త రికార్డు..ఏడాదిలో మూడు రెట్లు!




ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్‌బీఎస్‌ఎల్) రూపొందించిన 'భీమ్ పేమెంట్స్ యాప్', గత 12 నెలల్లో పటిష్టమైన వృద్ధిని నమోదు చేసింది. 2025 జూన్, 2026 మే నెల మధ్య కాలంలో ఈ యాప్ ద్వారా లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగింది. ఈ యాప్‌లో నెలవారీ లావాదేవీల సంఖ్య 2025 జూన్‌లో 7.964 కోట్లుగా ఉండగా, 2026 మే నెల నాటికి అది ఏకంగా 24.4 కోట్లకు చేరుకుంది. ఒక్క 2026 మే నెలలోనే ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. దేశవ్యాప్తంగా రోజువారీ అవసరాల కోసం డిజిటల్ చెల్లింపుల విధానాన్ని ప్రజలు గణనీయంగా వినియోగిస్తున్నారనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. జాతీయ ధోరణికి అనుగుణంగానే తెలంగాణలో కూడా భీమ్ యాప్ వృద్ధి నమోదైంది. ఇక్కడ సైతం 2025 జూన్ నుంచి 2026 మే మధ్య లావాదేవీల పరిమాణం మూడు రెట్లు పెరిగింది. 2026 మే నెలలో ఈ యాప్ ద్వారా రాష్ట్రంలో జరిగిన మొత్తం మర్చంట్ లావాదేవీలలో నిత్యావసరాలు 23.9% శాతం వాటాతో మొదటి స్థానంలో ఉండగా, ఫుడ్ అవుట్‌లెట్స్ (18.1%), క్విక్ కామర్స్ (11.6%) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇవే కాకుండా డెయిరీ అండ్ బేకరీలు (3.2%), పెట్రోల్ బంకులు (2.8%), ఈ-కామర్స్ (2.2%), ప్రభుత్వ సేవలు (2.0%) ఇతర ముఖ్యమైన కేటగిరీలుగా ఉన్నాయి. ఇది రోజువారీ ఖర్చులలో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. వీటితో పాటు యూపీఐ లైట్, యూపీఐ ఆధారిత రూపే క్రెడిట్ కార్డ్ వంటి సరికొత్త పేమెంట్ విధానాలను కూడా రాష్ట్ర ప్రజలు విస్తృతంగా వాడుతున్నారు.

# బిట్‌కాయిన్ పతనం.. పెట్టుబడిదారుల్లో ఆందోళన!



ప్రపంచంలో అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన 'బిట్‌కాయిన్' ఇటీవల 60,000 డాలర్ల స్థాయి కంటే దిగువకు పడిపోవడం పెట్టుబడిదారుల్లో ఆందోళన కలిగించింది. కొద్ది రోజుల క్రితం వరకు బలంగా కనిపించిన బిట్‌కాయిన్ ధర ఒక్కసారిగా సుమారు 59,000 డాలర్ల వరకు పడిపోవడంతో, క్రిప్టో మార్కెట్ భవిష్యత్తుపై మళ్లీ చర్చ మొదలైంది. దాదాపు 20 నెలల కనిష్ఠ స్థాయికి చేరిన ఈ పతనం వెనుక అనేక అంతర్జాతీయ ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ధర పతనానికి ప్రధాన కారణం.. ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ల పతనం, అమెరికా వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణంపై కొనసాగుతున్న ఆందోళనలు, పెట్టుబడిదారులు రిస్క్ ఉన్న ఆస్తుల నుంచి దూరంగా వెళ్లడం వంటి అంశాలు క్రిప్టో మార్కెట్‌పై ప్రభావం చూపాయి. సహ వ్యవస్థాపకుడు, సీఈఓ అవినాష్ శేఖర్ ప్రకారం.. బిట్‌కాయిన్ ధర తగ్గడానికి పెద్ద పెట్టుబడిదారులు లాభాలను స్వీకరించడం, మార్కెట్ సెంటిమెంట్ బలహీనపడటం, అలాగే డిజిటల్ ఆస్తుల్లో పెట్టుబడుల పునర్వ్యవస్థీకరణ కారణమయ్యాయి. ఇలాంటి పరిస్థితులు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సహజమేనని, దీర్ఘకాలిక విలువ, స్వల్పకాలిక ధరల మధ్య పెట్టుబడిదారులు తేడాను గుర్తిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో సానుకూల వార్తలు లేకపోవడం కూడా ధరలపై ఒత్తిడిని పెంచుతోంది. ముఖ్యంగా అమెరికాలో ప్రతిపాదిత క్లారిటీ యాక్ట్ అమలుపై స్పష్టత లేకపోవడం పెట్టుబడిదారులను మరింత జాగ్రత్తగా వ్యవహరించేలా చేస్తోందని బిట్‌డెల్టా ఇండియా సీఈఓ వికాస్ ఎం సచ్‌దేవా అన్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బిట్‌కాయిన్ పతనానికి కారణమని ముడ్రెక్స్ బిజినెస్ హెడ్ ప్రతీక్ గుప్తా అన్నారు. అమెరికా డాలర్ సూచీ గత 13 నెలల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. సాధారణంగా డాలర్ బలపడినప్పుడు బిట్‌కాయిన్ వంటి క్రిప్టో ఆస్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే ప్రస్తుతం క్రిప్టో మార్కెట్‌పై ఒత్తిడి కనిపిస్తోంది. అయితే.. ఈ పతనం మధ్యలో కూడా కొన్ని సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి. బిట్‌కాయిన్ నెట్‌వర్క్‌లో జరిగే కార్యకలాపాలు మాత్రం బలంగానే కొనసాగుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి నెట్‌వర్క్ యాక్టివిటీ క్రమంగా పెరుగుతుండగా, రోజువారీ లావాదేవీలు 8 లక్షలకు పైగా నమోదవుతున్నాయి. ఇది గత బుల్‌రన్ సమయంలో కనిపించిన స్థాయిలకు దగ్గరగా ఉండటం విశేషం. అంటే ధర తగ్గుతున్నప్పటికీ, బిట్‌కాయిన్ వినియోగం,నెట్‌వర్క్ కార్యకలాపాలపై విశ్వాసం ఇంకా కొనసాగుతోందని స్పష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి, బిట్‌కాయిన్ పతనమైందని అనుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌లో అస్థిరత మరికొంతకాలం కొనసాగవచ్చు. అయితే దీర్ఘకాలిక పెట్టుబడిదారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, పెట్టుబడులను విభజించడం, దశలవారీగా పెట్టుబడి పెట్టడం వంటి వ్యూహాలను అనుసరించాలని సూచిస్తున్నారు.

## భారీ డిమాండ్.. 10 లక్షలకు చేరుకున్న ఐక్యూబ్!



భారతదేశంలో ఈవీ రంగం వేగంగా విస్తరిస్తోంది. ఈ తరుణంలో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టీవీఎస్ మోటార్ ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్ ఐక్యూబ్ తయారీ సంఖ్య 10 లక్షల యూనిట్లను దాటింది. 2020లో మొదటిసారిగా విడుదలైన ఐక్యూబ్, తక్కువ కాలంలోనే భారత ఎలక్ట్రిక్ టూ-వీలర్ మార్కెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన మోడళ్లలో ఒకటిగా మారింది. కొన్ని సందర్భాల్లో.. బజాజ్ చేతక్ వంటి పోటీదారులు గట్టి పోటీ ఇస్తూనే మార్కెట్‌లో మొదటి స్థానానికి కూడా చేరుకుంది. టీవీఎస్ విడుదల చేసిన సమాచారం ప్రకారం, ఇప్పటివరకు ఐక్యూబ్ వినియోగదారులు అందరూ 14.94 బిలియన్ కిలోమీటర్లకు పైగా ప్రయాణం చేశారు. ఇది కేవలం అమ్మకాల గణాంకం మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షణలో కూడా పెద్ద పాత్ర పోషిస్తోంది. ఈ ప్రయాణాల ద్వారా సుమారు 5,22,969 టన్నుల కార్బన్ డయాక్సైడ్ (జూ2) ఉద్గారాలు తగ్గినట్లు కంపెనీ తెలిపింది. అంటే పెట్రోల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించబడటం వల్ల పర్యావరణానికి గణనీయమైన మేలు జరుగుతోంది. గత ఆరు సంవత్సరాల్లో ఈ స్కూటర్‌లో పెద్ద డిజైన్ మార్పులు జరగకపోయినా, ఇది నిరంతరంగా అప్‌డేట్ అవుతూ వచ్చింది. కొత్త రంగులు, ఫీచర్లు, బ్యాటరీ ఆప్షన్లు వంటి మెరుగుదలలు వినియోగదారులను ఆకర్షించాయి. ముఖ్యంగా ఈ స్కూటర్‌ను భారతదేశంలోని 3,000కి పైగా నగరాల్లో అందుబాటులో ఉంది. టీవీఎస్ ఐక్యూబ్ మూడు వేరియంట్లలో అందుబాటులో ఉంది. అవి బేస్ వేరియంట్, ఎస్ వేరియంట్, ఎస్టీ వేరియంట్.. వీటి ధరలు రూ. 1.07 లక్షల నుంచి రూ.1.72 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉన్నాయి. ఇవి 2.2 కిలోవాట్ బ్యాటరీ, 5.3 కిలోవాట్ బ్యాటరీ సామర్థ్యాలతో లభిస్తాయి.

# వరల్డ్‌కప్ ఎఫెక్ట్.. భారత్, ఐర్లాండ్ టీ20 సిరీస్ షెడ్యూల్‌లో మార్పులు..!




భారత్, ఐర్లాండ్ పొట్టి సిరీస్ షెడ్యూల్ మారింది. ఇది వరకు ప్రకటించిన సమయానికంటే గంట ముందే మ్యాచ్‌లు జరుగనున్నాయి. మహిళల టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌ల నేపథ్యంలో ఐర్లాండ్ క్రికెట్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత్, తమ జట్టు మధ్య జరుగనున్న రెండు టీ20ల సమయాన్ని మార్చినట్టు బుధవారం రాత్రి ఆ దేశ బోర్డు వెల్లడించింది. ఐర్లాండ్ పర్యటనలో శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని భారత పురుషుల జట్టు రెండు టీ20ల సిరీస్ ఆడనుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. జూన్ 26న తొలి టీ20.. ఆపై ప్రపంచకప్‌లో సెమీస్ బెర్తుపై కన్నేసిన టీమిండియా జూన్ 28న ఆస్ట్రేలియాను ఢీ కొట్టనుంది. ఉంది. లార్డ్స్ మైదానంలో ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు జరుగనుంది. దాంతో, రెండూ ఒకేసారి మొదలవ్వకూడదనే ఉద్దేశంతో.. ఆరోజు భారత్, ఐర్లాండ్ గేమ్‌ను గంట ముందు అంటే.. సాయంత్రం 6 గంటలకు నిర్వహించేందుకు ఐర్లాండ్ క్రికెట్, బీసీసీఐ అంగీకరించాయి. టీమిండియా మ్యాచ్‌లను ప్రసారం చేసే సోనీ స్పోర్ట్స్ సైతం షెడ్యూల్ మార్పునకు ఆమోదం తెలిపింది. అలానే.. ఇంగ్లండ్ పర్యటనలోనూ భారత జట్టు ఐదు టీ20ల సిరీస్‌లో మ్యాచ్‌ల సమయం కూడా తేడాగా ఉంది. రెండు, నాలుగో టీ20లు రాత్రి 7గంటలకు జరుగనుండగా.. మిగతా మూడు(ఒకటో, మూడో, ఐదో టీ20లు) మ్యాచ్‌లను రాత్రి 10 గంటలకు నిర్వహించనున్నారు. ఇక ఆగస్టులో మొదలయ్యే శ్రీలంక పర్యటన విషయంలోనూ బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. రెండు టెస్టుల సిరీస్‌కు అదనంగా మూడు టీ20 సిరీస్ ఉండదని స్పష్టం చేసింది.

# చివరి నిమిషంలో భారత టీ20 సిరీస్ రద్దు..?





భారత్, శ్రీలంక జట్ల మధ్య ఆగస్ట్‌లో జరగాల్సి ఉన్న టీ20 సిరీస్‌పై అనిశ్చితి నెలకొంది. టీమిండియా బిజీ షెడ్యూల్ కారణంగా ఈ సిరీస్ చివరి నిమిషంలో రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆటగాళ్ల పనిభారం, భవిష్యత్ టోర్నీల దృష్ట్యా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి భారత ఫ్యూచర్ టూర్ ప్రోగ్రామ్‌లో ఈ సిరీస్ లేదు. అయితే లంక బోర్డు అభ్యర్థన మేరకు బీసీసీఐ ఈ సిరీస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై ఇంకా అధికారిక షెడ్యూల్ కూడా విడుదల కాలేదు. ఈ లోపే బిజీ షెడ్యూల్ దృష్ట్యా బీసీసీఐ ఈ సిరీస్‌ను డిస్మిస్ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ సిరీస్‌కు ఓ ప్రత్యేకత ఉంది. గతేడాది నవంబర్‌లో శ్రీలంకను తీవ్రంగా ప్రభావితం చేసిన 'సైక్లోన్ డిట్వా' బాధితుల సహాయార్థం ఈ సిరీస్‌ను నిర్వహించాలని అనుకున్నారు. ఈ సిరీస్‌కు కేవలం క్రికెట్ పరమైన ప్రాధాన్యమే కాకుండా మానవతా కోణం కూడా ఉండేది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ లక్ష్యం నెరవేరేలా లేదు. టీ20 సిరీస్‌పై అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ఆగస్ట్‌లోనే ఇరు జట్ల మధ్య జరుగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ మాత్రం యథావిధిగా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఆగస్టు 15 నుంచి 27 వరకు జరగనున్న ఈ టెస్టులు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (ఔజ 2025-27)లో భాగంగా జరుగనున్నాయి.

## స్పోర్ట్స్

# న్యూజిలాండ్‌కు బిగ్ షాక్.. మూడో టెస్టుకు దూరమైన హెన్రీ, ఫిలిప్స్..!





కెన్నింగ్‌టన్ ఓవల్ టెస్టులో భారీ విజయంతో జోరు మీదున్న న్యూజిలాండ్ కు బిగ్ షాక్. మూడో టెస్టులోనూ గెలిచి సిరీస్ పట్టేయాలనుకున్న కివీస్ కీలక ఆటగాళ్ల సేవల్ని కోల్పోయింది. ఓవల్‌లో శతకంతో రెచ్చిపోయిన గ్లెన్ ఫిలిప్స్ 11 వికెట్లతో ఇంగ్లండ్ నడ్డి విరిచిన పేసర్ మ్యాట్ హెన్రీలు చివరి మ్యాచ్‌కు దూరమయ్యారు. దాంతో, నిర్ణయాత్మకమైన నాటింగ్‌హమ్‌లో టెస్టులో ఈ ఇద్దరు మ్యాచ్ విజేతలు లేకుండానే న్యూజిలాండ్ బరిలోకి దిగనుంది. ఇంగ్లండ్ పర్యటనలో 253 పరుగుల భారీ విజయంతో సిరీస్ సమం చేసిన న్యూజిలాండ్‌కు ఊహించని షాక్ తగిలింది. ఓవల్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో శతకంతో చెలరేగిన గ్లెన్ ఫిలిప్స్.. 11 వికెట్లతో జట్టును గెలిపించిన మ్యాట్ హెన్రీలు గాయం కారణంగా మూడో మ్యాచ్‌కు దూరమయ్యారు. 'ఓవల్ టెస్టు అనంతరం హెన్రీకి స్కానింగ్ చేశాం. అతడి ఎడమ కాలి పిక్క కండరాల్లో చిన్నపాటి చీలిక వచ్చింది. అతడు కోలుకునేందుకు రెండు నుంచి నాలుగు వారాలు పట్టనుంది. పక్కటెముకల నొప్పితో బాధ పడుతున్న ఫిలిప్స్ కోలుకునేందుకు ఎన్ని రోజులు పడుతుంది? అనేది తెలియాల్సి ఉంది' అని న్యూజిలాండ్ క్రికెట్ వెల్లడించింది. నాటింగ్‌హమ్ టెస్టుకు ఒక్క రోజే ముందే ఈ ఇద్దరూ అందుబాటులో లేకపోవడం కివీస్‌కు పెద్ద ఎదురుదెబ్బ అంటున్నారు విశ్లేషకులు. వీరిద్దరి స్థానంలో బెన్ సియర్స్, మిచెల్ శాంట్నర్ ఎంపికయ్యారు.



## నిజ జీవిత కథతో 'ఇట్స్ లైఫ్ బ్రో'.. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన హీరో నితిన్!

కేఎం అలియాస్ కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టి జంటగా నటిస్తున్న కొత్త చిత్రం 'ఇట్స్ లైఫ్ బ్రో' ఫస్ట్ లుక్ విడుదలైంది. ప్రామిసింగ్ హీరో నితిన్ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కేఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కృష్ణ మోహన్ సల్లగుండ్ల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సోమశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథ, కథనాలతో ఎమోషనల్ లవ్‌స్టోరీగా ఈ చిత్రం రూపొందుతోందని దర్శకుడు తెలిపారు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ భావోద్వేగ ప్రేమకథ అందరి హృదయాలకు హత్తుకునే విధంగా ఉంటుందని, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో కృష్ణమోహన్, పూజా సుందర్ శెట్టితో పాటు రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, అంబటి శ్రీనివాస్, దేవి ప్రసాద్, కిరీటి, త్రిశూల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే ఇ.రాజయ్య అందించగా, చైతన్య సినిమాటోగ్రఫీ, సాహిత్య సాగర్ సంగీతం, సత్య గిద్దుటూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది.

## డెడ్లీ డాక్టర్‌గా రజనీకాంత్.. 'ధర్మన్' టైటిల్ మేకింగ్ వీడియో విడుదల



అగ్ర కథానాయకుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ తన 173వ సినిమాతో మరోసారి అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యారు. 'ధర్మన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తలైవా 'ది డెడ్లీ డాక్టర్' అవతారంలో కనిపించనున్నారు. న్యాయాన్ని గెలిపించే ఓ వైద్యుడిగా రజనీకాంత్ పాత్ర చాలా వైవిధ్యంగా, పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా, ఉలగనాయగన్ కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రజనీ, కమల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత సినిమా రావడం విశేషం. ఈ చిత్రంలో సిమ్రన్, రాశీ ఖన్నా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా చిత్రబృందం 'ది ఓజీ స్వాగ్' అనే క్యాప్షన్‌తో టైటిల్ పోస్టర్ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో రజనీకాంత్ స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి అభిమానులను ఫిదా చేస్తున్నాయి. డాక్టర్ కోట్‌లో స్టెతస్కోప్‌తో, సీరియస్ లుక్‌లో తలైవా లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. న్యాయం కోసం ఏ స్థాయికైనా వెళ్లే డాక్టర్‌గా రజనీకాంత్ ఈ సినిమాలో కనిపిస్తారని టాక్. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న 'ధర్మన్' త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. రజనీ మార్క్ యాక్షన్, డైలాగ్స్, ఎమోషన్‌తో పాటు సామాజిక అంశాలను టచ్ చేసే కథతో ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.





## ఓటీటీ నుంచి థియేటర్లలోకి.. 'మిర్జాపూర్ ది మూవీ' టీజర్ విడుదల!


అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

## ఓటీటీలోకి వచ్చేసిన 'అవతార్ 3'.. తెలుగులోనూ స్ట్రీమింగ్!




హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్: ఫైర్ అండ్ యాష్" (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీ లోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. 'అవతార్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ 'ఫైర్ అండ్ యాష్'లో 'యాష్ పీపుల్' (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.




## రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం..

### 'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com